### యౌవ్వనులకు మరియు పెద్దలకు

# మిషను పొలపు వార్తలు

### దక్షిణ ఆసియా-పసిఫిక్ డివిజను



**నాల్గవ త్రిమాసము**

**అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025**

అనువాదం :

**డాఫోడిల్ & ఎమరాల్డ్**




# కణితి (ట్యూమర్) స్వస్థత కొరకు ప్రార్థించుట

**మరియా – చిలీ**

మరియా చిలీలోని ఒక భక్తిగల క్రైస్తవ కుటుంబంలో పెరిగింది. వారి కుటుంబ చర్చికి సంబంధించిన సెలవు దినములన్నియు గడిపారు. కానీ ఆ కుటుంబంలోని 5 సంవత్సరాల పాప, ఏంజెల్ యొక్క కాలేయం (లివర్)లో ఒక పెద్ద ట్యూమర్ (కణితి) ఉన్నదని డాక్టరు కనుగొనే రోజు వరకు ఎవరూ దేవునిని ప్రార్థించలేదు.

"దేవా, దయచేసి నా చెల్లెలి ప్రాణాలు కాపాడు" అని మరియా ప్రార్థించింది. మరియా వయస్సు 21 సంవత్సరాలు. వారి కుటుంబంలోని ముగ్గురు ఆడపిల్లలతో మరియా పెద్ద కుమార్తె. ఏంజెల్ చిన్న కుమార్తె.

స్కూల్‌లో ఏంజెల్ టీచర్‌గారు, ఏంజెల్‌కు ఉన్న ట్యూమర్ గూర్చి తెలుసుకున్నప్పుడు, ఆమె కూడా ప్రార్థించారు. ఆ టీచరు గారి భర్త సెవెంత్ డే ఎడ్వెంటిస్టు పాస్టర్ టీచర్‌గారు తమ చర్చిని ఏంజెల్ గురించి ప్రార్థించమని కోరారు.

సెవెంత్ ఎడ్వెంటిస్ట్ చర్చివారు ప్రార్థించుట, మరియా హృదయాన్ని తాకింది. తమకు తెలియని ఒక చిన్న అమ్మాయి కోసం చర్చి ఎందుకు ప్రార్థిస్తున్నదో మరియాకు అర్థం కాలేదు.

ఏంజెల్‌కు ఆపరేషన్ చేసే తేదీ దగ్గర పడుచున్న కొలది, మరియా మరింత ఎక్కువగా ప్రార్థించింది. ఏంజెల్ కోలుకుంటే తాను ఎడ్వెంటిస్ట్ చర్చికి వెళతామని వాగ్ధానం చేసింది.

"దేవా, మీరు ఏంజెల్‌ని స్వస్థపరిస్తే, మేము ఎడ్వెంటిస్ట్ చర్చికి వెళతాము. మేము మిమ్ములను అక్కడికి వెళ్ళాలని కోరుకుంటున్నారని మాకు ఇది నిర్ధారణ అవుతుంది" అని మరియా ప్రార్థించింది.

ఏంజెల్‌కు జరిగిన ఆపరేషన్ విజయవంతం అయ్యింది. హాస్పిటల్‌లో ఒక నెలరోజులు గడిపాక, ఏంజెల్ పూర్తిగా కోలుకుంది. ఆమె ఇంటికి తిరిగి వచ్చిన

తరువాత, ఏంజెల్ టీచర్ గారు, మరియు ఆమె పాస్టర్ భర్త, ఏంజెల్ కుటుంబాన్ని క్రమంగా దర్శించసాగారు. వారు ఏంజెల్ కుటుంబ సభ్యుల క్షేమమును గూర్చి ఏంజెల్ కుటుంబంపై వారు నిజమైన ఆసక్తిని చూపించి, ఆ గృహాన్ని తరచుగా సందర్శించేవారు.

పాస్టరు గారు, అతని భార్య ఒక అద్భుతమైన జంటగా మరియా భావించింది. అంత ప్రేమానురాగములు గల దంపతులను ఆమె ఎప్పుడూ చూడలేదు. వారి ద్వారా యేసుక్రీస్తు ప్రేమను పూర్తిగా మరియా తెలుసుకొనగలిగెను.

రెండు సంవత్సరముల తరువాత, మరియా మరియు ఆమె కుటుంబం యేసుక్రీస్తుకు తమ హృదయములను సమర్పించి, బాప్తిస్మం తీసుకున్నారు. 7 సంవత్సరాల వయస్సు ఉన్న ఏంజెల్ కూడా బాప్తిస్మం తీసుకొనెను.

క్రీస్తు ఈ భూమిపై పరిచర్య చేసినప్పుడు ఉపయోగించిన పద్ధతి ద్వారా మరియా కుటుంబం క్రీస్తువైపు మరలి జయము పొందినది. "క్రీస్తు పద్ధతి మాత్రమే ప్రజలను చేరుకొనుటలో నిజమైన విజయమును అనుగ్రహించును. రక్షకుడు ప్రజలతో కలిసి మెలిసి, వారి మంచిని కోరుకునే వ్యక్తిగా వారితో కలిసిపోయాడు. ఆయన వారి పట్ల సానుభూతి చూపించాడు. వారి అవరతలు తీర్చాడు. వారి విశ్వాసాన్ని గెలుచుకున్నాడు. చివరిగా వారిని "నన్ను వెంబడించండి" అని ఆహ్వానించాడు" అని శ్రీమతి ఎలెన్ వైట్ గారు అంటున్నారు. (మినిస్ట్రీ ఆఫ్ హీలింగ్ పేజీ 73).

చాలా నెలలుగా పాస్టరుగారు, ఆయన భార్య క్రీస్తు పద్ధతిని అనుసరించారు. మరియా కుటుంబంతో కొంత సమయం గడపడం, వారికి మంచి జరగాలని కోరుకోవడం, వారి పట్ల సానుకూల దృక్పథం కలిగి వారి భావాలను అర్థం చేసుకోవడం, మరియు ఆ కుటుంబం యేసుక్రీస్తును గూర్చి పూర్తిగా తెలుసుకొనగలుగునట్లు సహాయం చేశారు.

నేడు, మరియాకు 35 సంవత్సరాలు. చిలీలో ఉన్న ఏకైక సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో టీచరుగాను మరియు సలహాదారుగా ఆమె పనిచేయుచున్నారు.

మరియా, ఎక్కడకు వెళ్ళినను, దేవుడు తన ప్రార్థనలకు ఎలా జవాబు నిచ్చియున్నాడో, తన సాక్ష్యమును పంచుకొనుటకు ఆమె ఇష్టపడుతుంది. తాను ఒక పాస్టరుగారు మరియు అతని భార్య కూడా యేసుక్రీస్తు యొక్క అపరిమితమైన ప్రేమను తెలుసుకొనగలిగానని మరియా చెప్పుచున్నది.

మరియా 'ఈక్వెడార్'లో ఎడ్వెంటిస్ట్ వాలంటీర్ సర్వీసునందు ఒక సంవత్సరం పాటు మిషనరీ టీచర్‌గా పనిచేశారు. ఆమె సాక్ష్యం ద్వారా ప్రజల జీవితాలు మార్పు చెందడం ఆమె చూడగలిగారు. "నేను యేసుప్రభువును నా స్వరక్షకుడిగా అంగీకరించినప్పటినుండి, ప్రతీది ఒకదాని తరువాత ఒకటి అద్భుతమైన సంఘటనలుగా మారాయి" అని ఆమె చెప్పారు.

ఈ త్రిమాసంలో సమర్పించు 13వ సబ్బాతు కానుకలను క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్ అని కూడా పిలుస్తారు. ఇది చిలీలోని చిల్లాన్‌లో, మరియా బోధించే చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో రెండు ప్రాజెక్టులకు వినియోగించబడును. ఒక ప్రాజెక్ట్ డార్మిటరీలను (వసతి గృహాలను) నిర్మిస్తారు. తద్వారా 50 మంది విద్యార్థులు యూనివర్సిటీ క్యాంపస్‌లో చదువుకొనుటకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం యూనివర్సిటీలో 3 వేలమంది విద్యార్థులున్నారు. వీరిలో ఎక్కువ మంది ఎడ్వెంటిస్టులు కారు. వారు క్యాంపస్ వెలుపట నివసిస్తున్నారు. క్రొత్తగా నిర్మించే డార్మిటరీలో అందరికీ అవకాశాలు ఉంటాయి. కాని దూర ప్రాంతాల నుండి వచ్చి ఎడ్వెంటిస్ట్ చర్చీలలో మరియు పాఠశాలలో పనిచేయు నిమిత్తం యూనవర్సిటీలో థియాలజీ మరియు ఎడ్యుకేషన్ చదివే విద్యార్థులకు అవి అవసరం.

రెండవ ప్రాజెక్టు యూనవర్సిటీలో క్రొత్త ఎడ్వెంటిస్ట్ వాలంటరీ సర్వీస్ సెంటర్ ప్రారంభించుట ఈ సెంటర్ ప్రతి సంవత్సరం ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు 30 మంది మిషనరీలను పంపుతుంది. ఈ కేంద్రంలో విద్యార్థులకు మిషనరీలుగా శిక్షణ ఇవ్వడానికి 5 తరగతులు మరియు 250 మంది కూర్చొనగలిగే ఆడిటోరియం ఉంటుంది. వచ్చే వారం మిషనరీ టీచరుగా మరియా అనుభవం వినండి. మీరు ఇచ్చుచున్న కానుకలకై కృతజ్ఞతలు.

–ఆండ్రూ మెక్ ఛెస్నీ